# ఆనాటి రాత్రి....

ముళ్ళపూడి సర్వేశ్వరరావు

పూర్తిగా యిరవై యేళ్లువచ్చేటప్పటికి ప్రేమ తత్వము కొంత బోధపడ్డది. అంతవరకూ ప్రేమఅంటే యేదో అగాధంలా యుండేది అయినప్పటికి దానితోయేమీ జోక్యం కలిగించుకొనకుండా నాదారిని నేను జీవితము వెళ్ళబుచ్చేను. నాకు క్రొత్తగా యుద్యోగము దొరకడము నేనింకోయూరు వెంటనే పోవటము రెండూ యొకేసారి జరిగినై.

మాయింటి యజమానిభార్య ఆనాడు నాగదిలో నేనుకూర్చుండి చదువుకొనుచుండగా రావడము, అప్రయత్నముగ మా యిరువురి చూపులు యొకేసారి కలుసుకోవడము తలవని తలంపుగా తటస్థించేయి. అదేమిటోగాని అంతవరకూ యే పరస్త్రీని కన్నెత్తి చూడలేదు కాని యీమె చూపులు నన్ను అయస్కాంతంలా ఆకర్షించేయి. మా యిరువురియొక్క మొదటి చూపులోనే నాలుగుకళ్ళూ యేమేమో మాట్లాడుకొన్నాయి. ఆనాటినుండీ ఆమెపైనాకదో విధమైన కోరిక హృదయంలో రేకెత్తింది, కాని వారియింట్లోవేయుంటూ యిలాంటి వేషాలు వేస్తే అగదికూడా దక్కించుకోలేనేమోయని భయముతో కిక్కురుమనకుండా నాలోనే ఆకోరికలను జీర్ణింప జేసుకొంటిని. కాని ఆమెమాత్రము వీలున్నప్పుడల్లా యేదోయొక మిషతో నా గదిలోనికి వచ్చి యేవో పుస్తకములు చదువుకొనుటకు తీసుకుపోయేది, ఆమె వయస్సుకూడా ముదిరినట్లు లేదు. దానికితోడు మంచి అందగత్తె. పూర్ణ యౌవ్వనంతో మిలమిలలాడుచు, చక్కని కమ[illegible] యుండెను. నా గదిలోనికి ఆమె వచ్చునపుడల్లా ఆమె సౌందర్యమునలామంత్రముగుని వలె విశ్చేష్టుడనై చూస్తుండేవాడిని.

ఆమె భర్త అయూళ్లోనే యుద్యోగంచేస్తుండేవాడు, చాల మర్యాదస్తుడు మంచివాడు ఈ దంతతులకుమాత్రం యింకా భగవంతుడు కరుణించి సంతానమివ్వలేదు తీక్షణముగా అతని ముఖమువంక చూస్తే యేదో యొక విచారరేఖ ఆవరించినట్లు పొడగట్టుతుంది, నే నెన్నిసార్లో దానికి కారణ మడుగుదామనుకున్నాను కాని ఆయన యేమనుకుంటారో అన్న భయముచే ఆ ప్రయత్నంనుండి విరమించుకొనేవాడిని. రెండు మూడు సార్లామెన్నునాగదిలో యుండడంచూచి కూడ ఆయన యేమీ అనలేదు. అందుచే నా మనస్సు పరిపరి విధాల పరుగెడుతుండేది

ఆరోజు కర్మవశాత్తూ యింటికివచ్చేసరికి రాత్రి పదిగంటలై యుంటుంది. రోజూవీధితలుపు తీసేయుండేదికాని ఆరోజు లోపల గడియవేసి యుండుటవలన మెల్లగా తలుపుతట్టాను, ఆమె చిరునవ్వుతోవచ్చి తలుపుతీసి నిల్చింది, నేను మామూలుగా నాగదిలోనికిపోయి చాలయుక్కగా యుండుటచే మంచమును లోని మందువాలో వేసుకొని నిద్రపోయేను, ఎంతసేపుపడుకొన్నానో తెలియదుకాని నాగుండెలమీద యేదో బరువు పడ్డట్లు తోచుటచే భయముతో అలా పడుకొనే కండ్లు విప్పిచూచేసరికి నాకళ్ళను నేనే నమ్మలేకపోయేను, నానోటమ్మట మాట పెగులలేదు. నా ఒళ్లు ఒక్కసారిగా చల్లబడినట్లయింది. చిరునవ్వుతో ఆమె మంచముపై కూర్చుండి నేలపైకి

చూస్తోంది. అప్రయత్నముగా నా నోటినుండి ఇంతరాత్రి.... మీరు .. నా పక్కలో అన్న ముక్కలు తడబడుతూ వెలువడకముందే పరవా లేదు. మావారు క్యాంపుకు వెళ్ళేరు. అంటూ అమాంతంగా నన్ను కౌగలించుకొంది నా గుండెలు దడ దడ కొట్టుకున్నయ్, వేడి రక్తం అపాదమస్తకము చిమ్ముతున్నట్లుంది. కిక్కురుమన కుండా ఆమె కౌగిలిలో అలానేయుండిని

అప్పటివరకూ పరస్త్రీ స్పర్శ యెలాటిదో యెన్నడు యెరుగనివాడను. చిన్నతనం బ్రహ్మచర్య వ్రతంతో యిరవైయేండ్లు గడిపాను కాని యిప్పుడో ఒకానొక స్త్రీ బలవంతంగా తనంతట తానువలచి కోరుచున్నప్పుడు యేమనాలో నాకు తెలియలేదు నేనేదో గొప్ప ద్రోహము చేస్తున్నానని నా హృదయంలో ఢంకా దెబ్బలు మ్రోగుతున్నాయి, కాని యిల్లాంటి పరిస్థితిలో తనంతటతాను యొకనికి ఆనందం చేకూర్పనెంచి నపుడు వారించుట యెంతటివారికైనను సాధ్యమై నదికాదు. ఇలాంటి సందేహాము లనేకములు బుద్ధిలోపుట్టి గొప్పతుఫాను చెలరేగింపు చున్నట్లు యింది. నా శరీరమునిండా తేళ్ల జెర్రెలూ పాకు తున్నట్లనిపించింది కాని ఆమె యొక్క చేష్టలు నా శరీరమునే నానుండి విడదీసినట్లు చేసినై. ఆ పండువెన్నెలరాత్రి చల్లని పిల్లవాయివులు మెల్లగా వీచుతుంటే...ప్రక్కలో చిరునవ్వుతో యున్న చక్కని ముఖము సముద్రపు అలలవలె పైకు బుకుతూ యున్న యౌవ్వనం తుమ్మెద రెక్కలవంటి ముంగురులు చూపరుల హృద యము వెంటనే కరిగించు తీక్షణమైన జాలి చూపులు నన్ను నిర్జీవమును చేసినై నన్ను నే నే మరచిపోయి అప్రయత్నముగా ఆమెను వడి లోనికి తీసుకొని బిగియార తనివితీర హృదయా నికి హత్తుకున్నాను. అలాగే రాత్రంతా యొకరి కౌగిలిలో యొకరము గడిపాము.

నా జీవితములో యెన్నడు ఊహించని, అను భవించని సౌఖ్యమును ఆమె అనాడు కూర్చినది ఆనాటిరాత్రే నా జీవితయాత్రకు ప్రధమ సోపాన మనిభావించేను

మరునాడా మెభర్త వచ్చి తనుకాయూరినుండి బదిలీచేసేరనువార్త నా చెవినివేసేనరికినాగుండెలో పిడుగుపడినట్లయింది. వెంటనేవారు యిల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయేరు ఆమెను వదలలేక చివరకి కన్నీళ్ళధారతో ఆమెను దీవిస్తూ సాగనంపేను అప్పడే ప్రేమయొక్క మహాత్యము నా హృద యములో బాగానాటుకుంది. ఆనాటినుండే ప్రేమ యొక్కమహత్యము బాగా గుర్తించిదానియొక్క శక్తికి ఆశ్చర్యపడ్డాను కాని ఆమెను మరల పొందలేనుగదా యన్న విచారముమాత్రము నా హృదయములో బాగా నాటుకుంది.

సముద్రపు అలను కాలమును యెవ్వరు అడ్డుపెట్టగేలరుగదా? ఎట్టే కాలము తన పనిని యథావిధిగా చేస్తున్నదో యున్నట్లు యొక్క సంవ త్సరకాలము యిట్టేగడిచిపోయెను, కాని ఆమెను మరల కలసుభాగ్యము మాత్రము నా కబ్బలేదు. అప్పుడప్పుడు దినిర్మలమైన ఆకాశము పండు వెన్నెలలో జ్యోతివలె వెలుగుచుండు చంద్రుడు కనిపించినపుడల్లా ఆనాటిరాత్రి జరిగిన మధుర సంఘటనలన్నియు తలంపుకు వచ్చేవి. ఆనాటి రాత్రే నా జీవితాధ్యాయముకు తొలిది చివరది యనే నిశ్చయాని కొస్తుండేవాడిని


మా ఏజంట్లకు

హెచ్చరిక

★

ప్రతిమాసం ఏడవ తేదీలోపుగా జమా ఖర్చుల స్టేటుమెంటున్నూ, పైకమున్నూ పంపించవలసినదిగా మా ఏజంట్లను కోరు చున్నాము. ఇదివరలో బాకీలున్నవారు వెంటనే తమ బకాయి మొత్తాలను చెల్లించ వలెననికూడా హెచ్చరిక.

మేనేజరు

"ఆనందవాణి"